
## పశుపోషణ మరియు పశుగ్రాసాల ప్రదర్శనలు

పశువైద్య శాస్త్రం పరిధిలో పశుగ్రాస ప్రదర్శనలు, పశువైద్యశిబిరాలు, పశు పోషణలో శిక్షణ, పశువుల మరియు పక్షి జాతుల ప్రదర్శన క్షేత్రాలను కృషి విజ్ఞాన కేంద్రం నిర్వహిస్తున్నది.

## శిక్షణా కార్యక్రమాలు

కృషి విజ్ఞాన కేంద్రం స్థాపించినప్పటి నుండి ఇప్పటివరకు దాదాపు 1920 శిక్షణా కార్యక్రమాలను నిర్వహించింది. వ్యవసాయం మరియు ఇతర వ్యవసాయ సంబంధిత విభాగాలలో రైతులకు, రైతు మహిళలకు, గ్రామీణ యువతకు మరియు విస్తరణ శాఖాధికారులకు మొత్తం 52,800 మందికి శిక్షణలు ఇవ్వబడినాయి.




శిక్షణా కార్యక్రమాలు

## విస్తరణ కార్యక్రమాలు

రైతు దినోత్సవాలు, క్షేత్రప్రదర్శనా దినాలు, వ్యవసాయ విజ్ఞాన ఆధారిత లఘు చిత్రాలను చూపెట్టడం, ప్రదర్శనలు, సాంకేతిక వారోత్సవాలు, రైతు విజ్ఞాన యాత్రలు మొదలైన కార్యక్రమాలను రైతాంగానికి కేవికే నిర్వహిస్తున్నది.



రైతు విజ్ఞాన యాత్రలు

## మహిళా సాధికారత

గ్రామీణ మహిళలకు ఇంట్లోనూ, పొలంలోనూ పరిస్థితులు చక్కబడేలా మరియు సాధికారత కోసం అనువైన సాంకేతిక నైపుణ్యాలను కెవీకే అందజేయడం జరుగుతూ వుంది. దీని కోసమై, చాలా శిక్షణా కార్యక్రమాలు, వ్యవసాయంలో మహిళా దినోత్సవాలు, ఆహారం మరియు పోషణ గురించిన కార్యక్రమాలు, జీవనోపాధి కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమాల ద్వారా రైతు మహిళల ఆదాయం పెంచడం పైన ప్రాముఖ్యత నివ్వడం జరిగింది.

## కృషి విజ్ఞాన కేంద్రంలోని ప్రదర్శనా క్షేత్రాలు


కృషి విజ్ఞాన కేంద్రంలోని ప్రదర్శనా క్షేత్రం 11 హెక్టార్ల విస్తీర్ణత కలిగి వుంది. దీనిలో జొన్న, నూనె గింజలు, పప్పు దినుసులు, ఉద్యానవన పంటలు, జీవన ఎరువులు, వానపాముల ఎరువు, ఈముపక్షులు, కోళ్ళు, కుందేళ్ళు, గొర్రెలు, మేకలు, పూలు, ఔషధ మొక్కలు, నీటి పరివాహక ప్రాంతం మరియు వ్యవసాయ పనిముట్లు వంటి ప్రదర్శనా విభాగాలువున్నాయి.




ఈముపక్షులు

## కేవికే ప్రచురణలు

కృషి విజ్ఞాన కేంద్రము రైతులకు అందుబాటులో వివిధ ప్రచురణలు తెలుగులో అందచేసింది. ఈ ప్రచురణలు ముఖ్యంగా మెట్ట వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, పంటల యాజమాన్య పద్ధతులు, పశుపోషణలో మెళుకువలు, పండ్లు, పూలు మరియు కూరగాయల యాజమాన్య పద్ధతులు, నీటి పరివాహక ప్రాంతాల యాజమాన్యము, మహిళా సాధికారత మరియు జీవనోపాధిని కల్పించు వివిధ ఉత్పత్తుల తయారి గురించి వివరిస్తాయి. ఇవి రైతులకు అతి తక్కువ ధరలో (రూ. 5/- ప్రచురణకి) అందజేయబడుతుంది.




# కృషి విజ్ఞాన కేంద్రం

### రంగారెడ్డి జిల్లా

## ఒక పరిచయం






**ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్**
కృషి విజ్ఞాన కేంద్రం-రంగారెడ్డి జిల్లా
కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధనా సంస్థ
హయత్‌నగర్ పరిశోధనా క్షేత్రం
హయత్‌నగర్ - 501 505, రంగారెడ్డి జిల్లా, ఆంధ్రప్రదేశ్
Phone: 040-24200732, Fax: 040-24531802
E-mail: kvk@crida.ernet.in, [redacted]
Website : www.crida.ernet.in/kvk/kvkhomepage.htm


# కృషి విజ్ఞాన కేంద్రం

## రంగారెడ్డి జిల్లా

### ఉపోద్ఘాతం

1976-77 సం॥లో భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి వారి ఆధ్వర్యంలో కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధనా సంస్థకు అనుబంధంగా రంగారెడ్డి జిల్లా కృషి విజ్ఞాన కేంద్రం స్థాపించబడినది. కృషి విజ్ఞాన కేంద్రంలో సస్య విజ్ఞానము, సస్యరక్షణ, భూసంరక్షణ, వ్యవసాయ యాంత్రీకరణ, ఉద్యానశాస్త్రము, పశుపోషణ-వైద్యం, వ్యవసాయ ఆర్థిక శాస్త్రం, గృహ విజ్ఞానము మరియు వ్యవసాయ విస్తరణ రంగాలకు సంబంధించిన శాస్త్రవేత్తలు మరియు సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు.

ఈ కెవీకె యొక్క ముఖ్య ఉద్దేశ్యం వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని జిల్లా రైతాంగానికి అనుకూలంగా మార్పుల చేర్పులతో క్రమబద్ధీకరణ చేసి అందించటం మరియు క్షేత్రప్రదర్శనలు, శిక్షణా కార్యక్రమాలు, వ్యవసాయ విస్తరణ కార్యక్రమాల ద్వారా రైతులను చైతన్య పరచడం. కృషి విజ్ఞాన కేంద్రం రంగారెడ్డి జిల్లా హైదరాబాద్‌కు 11 కి.మీ. దూరంలో హయత్‌నగర్‌కి మరియు మహావీర్ హరిణ వనస్థలికి మధ్యన వుంది.




రంగారెడ్డి జిల్లాలోని మండలాలు

### నిర్దేశకాలు

- క్షేత్రపరిశీలన (OFT) ద్వారా వివిధ సాంకేతిక పద్ధతులను రైతు పొలాల్లో పనిచేస్తున్నాయా లేదా మార్పులు చేర్పులు అవసరమా అన్న విషయాలను పరిశోధించడం.
- ప్రథమ శ్రేణి క్షేత్ర ప్రదర్శనల (FLD) ద్వారా, రంగారెడ్డి జిల్లాలోని వివిధ పంటలకు సంబంధించిన మరియు నిరూపింపబడిన వ్యవసాయ సాంకేతిక విషయాలను గ్రామాల్లోని రైతుల పొలాల్లో ప్రదర్శించడం.
- నైపుణ్యాన్ని పెంపొందించే శిక్షణా కార్యక్రమాల ద్వారా, నూతన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు, రైతు మహిళలు, గ్రామీణ యువత మరియు గ్రామ స్థాయి విస్తరణ అధికారులకు అందచేయటం.
- విస్తృతంగా జిల్లాలోని వ్యవసాయ రంగానికి, నూతన వ్యవసాయ పరిజ్ఞానాన్ని తెలియజేయడం కోసం క్షేత్ర దినోత్సవాలు, రైతు దినోత్సవాలు, ప్రదర్శనలు, క్షేత్రప్రదర్శనలు, సాంకేతిక వారోత్సవాలు జరపడం. జిల్లాలో వున్న ఇతర అనుబంధ సంస్థలు / శాఖలతో కలిసి వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలలో పాలు పంచుకోవడం.

### క్షేత్ర పరిశీలన (OFT)

వివిధ నూతన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిశీలించి, మెరుగపరచడానికి వరి, కంది, మొక్కజొన్న,జొన్న, ఆముదము, టమాటో, మిరప, మామిడి పంటల యాజమాన్యము మరియు వ్యవసాయ యంత్రాలపై క్షేత్ర పరిశీలన నిర్వహించబడుతున్నాయి.



డ్రమ్‌సీడర్‌తో నాటబడిన వరి క్షేత్రపరిశీలన

### ప్రథమ శ్రేణి క్షేత్రప్రదర్శనలు (FLD)

పప్పు దినుసులైన కందులు, పెసలు, మినుములు మరియు శనగ పంటలలో సస్యరక్షణ, అధిక దిగుబడి వంగడాలు, వ్యవసాయ యాంత్రీకరణలతో దాదాపు 237 హెక్టార్లలో ప్రథమ శ్రేణి క్షేత్రప్రదర్శనలు జరిగాయి.

నూనె గింజలయిన ఆముదం, ప్రొద్దు తిరుగుడు, వేరుశనగ, నువ్వుల పంటలలో 588 హెక్టార్లలో 1313 రైతు కుంటుంబాలకు క్షేత్రప్రదర్శనలు జరిగాయి. వీటిలో కూడా సమగ్ర సస్యరక్షణ, సమగ్ర పోషణ యజమాన్యము, నూతన పంగడాలు ప్రదర్శించారు.



ప్రొద్దుతిరుగుడు సమగ్ర పోషణ యాజమాన్యం క్షేత్రప్రదర్శన

ఇతర పంటలైన జొన్నలు, మొక్కజొన్న, ప్రత్తి, వరి, కూరగాయల పంటలలో 3648 రైతు కుటుంబాలకు 1449 హెక్టార్లలో ప్రథమశ్రేణి క్షేత్రప్రదర్శనలు జరిగాయి. ఎక్కువ మంది రైతులు లబ్ధిపొందేలా అధిక దిగుబడి వంగడాలు, సమగ్ర పోషణ యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ మరియు ఆధునిక పరికరాల మీద ప్రదర్శనలు ఇవ్వబడ్డాయి.



మొక్కజొన్న యాజమాన్య పద్ధతుల క్షేత్రప్రదర్శన